క్లుప్తంగా

పాలిటెక్నికల్ కళాశాలలో క్రీడలు ప్రారంభం

గుడివాడ టౌన్: స్థానిక వీకేఆర్ అండ్ వీఎస్‌బీ పాలిటెక్నికల్ కళాశాలలో రాష్ట్ర స్థాయి టెక్నికల్ ఫీస్ట్ గురువారం జరిగింది. విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తామన్నారు. టెక్నికల్ ప్రాజెక్ట్ ఎక్స్‌పో, క్విజ్, కల్చరల్ యాక్టివిటీస్, తెలుగు అమ్మాయి తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. కరస్పాండెంట్ కోదండరామయ్య, డైరక్టర్ కల్యాణ్‌కుమార్, ప్రిన్సిపల్ ఎం నాగు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్‌హెచ్‌వీ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విజయాలు

గుడివాడ టౌన్: స్థానిక ఆంధ్ర నలంద మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు విజయపరంపరలో దూసుకుపోతున్నారు. విజయవాడలో జరిగిన ఏకపాత్రాభినయ పోటీల్లో పాఠశాల విద్యార్థిని వాగ్దేవి విజయం సాధించగా జిల్లా స్థాయి సైన్స్ అండ్ ఎగ్జిబిషన్, పెయింటింగ్ పోటీల్లో తమ విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించి బహుమతులు సాధించారని పాఠశాల హెచ్‌ఎం పి.లక్ష్మీ స్రవంతి తెలిపారు. విద్యార్థులు వి. వసంత సాయి, భార్గవ్‌రామ్ సైన్స్ ఎగ్జిబిషన్‌లో ప్రథమ, ద్వితీయ స్థానాలు, కౌశల్ పోటీలలో షేక్ బాజీ, సుదర్శన్ తేజ, మణికంఠ మొదటి రెండు బహుమతులు సాధించారని తెలిపారు. వీరికి గైడ్‌చేసిన టీచర్ పీవీవీ సత్యనారాయణ, టి.దస్తగిరి, కె.పద్మకుమారిని అభినందించారు.

చోరీలు అరికట్టేందుకు పటిష్ట చర్యలు: డీఎస్పీ

గుడివాడరూరల్: రద్దీగా ఉండే ప్రాంతాల్లో చోరీలను అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని డీఎస్పీ పి.శ్రీకాంత్ తెలిపారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఉన్న పోలీస్ కంట్రోల్ రూమ్ వద్ద ఆర్టీసీ బస్టాండ్ అధికారులు, టూటౌన్ సీఐ బి.తులసీధర్, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏడు సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ట్రాఫిక్ ఎస్‌ఐ ప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్, కొండలరావు పాల్గొన్నారు.

తోట్లవల్లూరు: పోలీస్‌స్టేషన్‌ను గుడివాడ్ డీఎస్పీ పి. శ్రీకాంత్ గురువారం సందర్శించారు. ఆయనకు పమిడిముక్కల సీఐ కిషోర్‌బాబు, ఎస్‌ఐ విశ్వనాథ్, సిబ్బంది స్వాగతం పలికారు. కార్డులను పరిశీలించి కేసుల నమోదు వివరాలు, సిబ్బంది పనితీరు గురించి ఆరా తీశారు.

మెటీరియల్ పంపిణీ

పామర్రు: ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి విద్యార్థులను తీర్చి దిద్దడంలో యూటీఎఫ్ సభ్యులు చేస్తున్న సేవలు అభినందనీయమని గుడివాడ డీవైఈవో పద్మరాణి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో యుటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన పదవ తరగతికి సంబంధించిన మోడల్ టెస్టు పేపర్స్‌ను గురువారం ఆవిష్కరించారు. పామర్రు ఎంఈవో-1 చంద్రశేఖర్‌సింగ్, ఎంఈవో-2 విజయవాణి, యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి శొంఠి అంకరవి, తదితరులు పాల్గొన్నారు.

'ఆడుదాం.. ఆంధ్రా' విజయవంతం చేద్దాం

కైకలూరు: 'ఆడుదాం.. ఆంధ్రా' కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎంపీపీ అడవి కృష్ణ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండలంలోని సచివాలయ సెక్రటరీలు, డిజిటల్ అసిస్టెంట్లు, వలంటీర్లకు వ్యాయామోపాధ్యాయులతో శిక్షణ ఇచ్చారు. వాలీబాల్, కబడ్డీ వంటి ఆటల కోర్టుల కొలతలు, ఏ విధంగా ఆటలను నిర్వహించాలనే అంశాలపై పీడీలు శిక్షణ ఇచ్చారు. ఎంపీడీవో వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో 'ఆడుదాం.. అంధ్రా' నిర్వహణకు 13 క్రీడా మైదానాలను గుర్తించామన్నారు. తహసీల్దారు బి.మురళీకృష్ణ, ఎంఈవోలు డి.రామారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

హైస్కూల్‌కు ఆర్వో ప్లాంటు

కలిదిండి: విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించడానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని కెనరా బ్యాంకు భీమవరం శాఖ ఏజీఎం కూనపరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. కోరుకొల్లు జెడ్పీ హైస్కూల్‌లో రూ.1.70 లక్షలతో ఆర్వో ప్లాంటును గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ జేవీఎస్ గజపతి వర్మ, మాజీ సర్పంచ్ చన్నంశెట్టి సుబ్రహ్మణ్యం ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆదరించండి: ఎమ్మెల్యే

కైకలూరు: గ్రామాల్లో అభివృద్ధిని చూసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మరోసారి పట్టం కట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. తామరకొల్లు గ్రామంలో 'ఆంధ్ర ప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమం గురువారం జరిగింది. గ్రామంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాల బోర్డు, పార్టీ జెండాను నాయకులతో కలసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో రూ.20.08 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. సీఎం జగన్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, జెడ్పీటీసీ కురేళ్ళ బేబీ, సర్పంచ్ భట్రాజు శివాజీ, చెరుకువాడ బలరామరాజు, కై కలూరు సర్పంచ్ దానం మేరీ నవరత్న కుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్మా నహేమియా తదితరులున్నారు.


పామర్రులో కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ పార్టీ నాయకులు


తోట్లవల్లూరులో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ రాజామణి, జెడ్పీటీసీ రామ్మోహన్‌రెడ్డి


పమిడిముక్కల మండల పరిషత్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు


రెడ్డిపాలెంలో సీఎం జగన్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు, కాలనీ వాసులు


కైకలూరు మండలం వేమవరప్పాడులో కేక్ కట్ చేస్తున్న అభిమానులు

జగనన్న నిండు నూరేళ్లు ఆనందంగా ఉండాలి

గుడివాడ టౌన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమాన్ని కోరుతూ ఏవిధమైన తారతమ్యాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్న జగనన్నకు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని తిరిగి ముఖ్యమంత్రిగా వచ్చే ఏడాది జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటున్నానన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి హనుమంతరావు, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, కార్యదర్శి చింతల భాస్కరరావు, నందివాడ ఎంపీపీ పెయ్యల ఆదాం, రూరల్ మండల అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, నియోజకవర్గం లోని పలు గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి అద్దేపల్లి పురుషోత్తం ఆధ్వర్యంలో కార్యకర్తలు రక్తదానం చేశారు. మొత్తం 10 మంది ఈ రక్తదానంలో పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పాలేటి చంటి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్‌లు మాదాసు వెంకట లక్ష్మీ కుమారి, జ్యోతుల సత్యవేణి, తదితరులు పాల్గొన్నారు.

గుడివాడరూరల్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) ఆకాంక్షించారు. మండలంలోని బిళ్లపాడు గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినోత్సవంలో గురువారం ఎమ్మెల్యే కొడాలి నాని ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, అభిమానులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిసున్న గొప్ప నాయకుడికి రాష్ట్ర ప్రజల చల్లని ఆశీస్సులు, దీవెనలు ఇవ్వాలని ఆయన కోరారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా నిరంతరం పని చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు.

తోట్లవల్లూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు తోట్లవల్లూరులో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కేక్‌ను ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ జొన్నల రామ్మోహన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి కట్ చేశారు. వైస్ ఎంపీపీ కళ్లం శివారెడ్డి, పంచాయతీరాజ్ విభాగం జిల్లా కన్వీనర్ మోర్ల రామచంద్రరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ కిలారం శ్రీనివాసరావు, మండల సచివాలయ కన్వీనర్ నడకుదురు రాజేంద్ర, సర్పంచులు బొమ్మారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పెనమకూరి నరశింహాశర్మ, శీలం రమేష్, ఎంపీటీసీ మరీదు మధుబాబు, నాయకులు గాదె ఉమా, యరగాని శివశంకర్, కిలారం రామకృష్ణ, ఈడ్పుగంటి రూబెన్, గోపిశెట్టి ఫణికుమార్, తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయం

పామర్రు: అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే ప్రధాన ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. జగనన్న జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పలు కార్యక్రమాలను పార్టీ కార్యాలయ ఆవరణలో గురువారం నిర్వహించారు. తొలుత పార్టీ కార్యాలయంలో మహానేత వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి తదుపరి కేక్ కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద వాడి కష్టం తెలిసిన వ్యక్తిగా సీఎం జగన్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. జగనన్న నిండు నూరేళ్లు ఆయుఆరోగ్యాలతో చల్లగా ఉండాలని అకాంక్షించారు. ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ జెడ్పీటీసీలు కె.స్వరూపరాణి, రాజులపాటి పార్వతి, వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు,ఆరుమళ్ల రమాదేవి, కో ఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, ఎంపీటీసీలు టీ శ్రీనివాసరావు,పీ రత్న కుమారి, మహేష్, గ్రామ సర్పంచ్ ఉప సర్పంచులు కె.కస్తూరి, డి.బాల వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఎంపీపీ కళ్లం వెంకటేశ్వరరెడ్డి, మండల రైతు సలహామండలి అధ్యక్షుడు ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, పార్టీ నాయకులు డి. శ్రీరామిరెడ్డి, కాకర్ల వెంకటేశ్వరరావు,పెయ్యల రాజు, నవుడు సింహాచలం, పంచాయతీ వార్డు మెంబర్లు, ఐదు మండలాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

పెదపారుపూడి: మండల కేంద్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పుట్టిన రోజుల వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ వైఎస్సార్ సీపీ నాయకులు ఏర్పాటు చేసిన భారీ కేక్ కట్ చేసి అభిమానులకు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుపరిపాలన అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో పామర్రు మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ తుమ్మల ఉషారాణి, ఎంపీపీ గోగం సురేష్, వైఎస్ ఎంపీపీ పొనుగుమాటి రజిని, మండల సచివాలయాల కన్వీనర్ జాజుల చిన్నారి, మండల కన్వీనర్ గోళ్ళ సోమేశ్వరరావు, బీసీ సెల్ కన్వీనర్ జాజుల నాగరాజు, మండల నాయకులు పాల్గొన్నారు.

పమిడిముక్కల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం వైఎస్సార్ సీపీ మండల కమిటీ ఆధ్వర్యంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కలిసి కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు. గుర్రాల్లంక సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు. మంటాడ రెడ్డిపాలెం, ఇందిరమ్మ కాలనీల్లో సీఎం జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

మండవల్లి: మండల కేంద్రంలో గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గాప్రసాద్ (రాము), వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ చేబోయిన వీర్రాజు, సర్పంచ్ మెండా ఝాన్సీ, మెండా సురేష్, సొసైటీ అధ్యక్షుడు బొమ్మనబోయిన గోకర్ణ యాదవ్, ముంగర మల్లికార్జునరావు, కన్వీనర్ వల్లూరి శివరామకృష్ణ పాల్గొన్నారు.

కైకలూరు: జననేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుక స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణతో కలసి భారీ కేక్ కట్ చేశారు. అనంతరం ఇద్దరూ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు మళ్లీ వైఎస్ జగన్ మోహనరెడ్డినే సీఎంగా కావాలని ఆకాంక్షిస్తున్నారని చెప్పారు. ఆయన నిండు నూరేళ్లు వర్ధిల్లాలని కోరారు. ఏలూరు రెడ్‌క్రాస్ ఆధ్వర్యాన రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. నియోజకవర్గం వ్యాప్తంగా మొత్తం 115 మంది రక్తదానం చేశారు. వీరిలో ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, డీఎన్నార్ కుమారుడు దూలం వీర శ్యామ్ ఫణికుమార్, ముదినేపల్లి ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సభ్యుడు కూనవరపు సతీష్, పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీపీలు అడవి కృష్ణ, పెద్దిరెడ్డి శ్రీరామదుర్గా ప్రసాద్, రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీలు కురెళ్ళ బేబీ, ఈడే వెంకటేశ్వరమ్మ, డీఎన్నార్ కుమారుడు వినయ్, జిల్లా వైఎస్సార్ సేవాదళ్ కమిటీ అధ్యక్షుడు బలే నాగరాజు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షులు భట్రాజు శివాజీ, గుమ్మడి వెంకటేశ్వరరావు, మోట్రూ ఏసుబాబు, రమేష్, సర్పంచ్ దానం మేరీ నవ రత్నకుమారి, తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వేమవరప్పాడు సచివాలయం, రైతు భరోసా కేంద్రాల వద్ద కేక్ కట్ చేశారు. కార్యక్రమములో సర్పంచ్ నున్న రాంబాబు, ఉప సర్పంచ్ జాజులరాజు, నున్న శ్రీను, బూచాలు, కురెళ్ల శ్రీను, గణపతులు, బాసయ్య, వెంకట శ్రీను, పెద్దిరాజు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను కొతవరం, గుడ్లవల్లేరులో గురువారం వైభవంగా నిర్వహించారు. కేక్‌లు కట్ చేసి చిన్నారులకు పంపిణీ చేశారు.

కలిదిండి: స్థానిక శాసన సభ్యుడు దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) గోపాలపురం యూత్ ఆధ్వర్యంలో జరిగిన జగనన్న జన్మదిన వేడుకలకు హాజరై కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, సర్పంచ్ మసీముక్కుల మారుతి ప్రసన్న, వైస్ ఎంపీపీ కట్టా నాగలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ కొల్లాటి సత్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు తిరుమాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


గుడివాడలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని తదితరులు


కైకలూరు పార్టీ ఆఫీసులో కేక్ తినిపించుకుంటున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ జయమంగళ


కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు తినిపిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని

సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు



ముదినేపల్లి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ముదినేపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యాన వైఎస్సార్ సీపీ నాయకులు కేక్ కట్ చేసి ప్రజలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, పార్టీ నాయకులు నిమ్మగడ్డ భిక్షాలు, శీలం రామకృష్ణ, కోమటి విష్ణువర్ధన్, గంటా కోటేశ్వరరావు, ఈడే వెంకటేశ్వరరావు, పేర్ని పృథ్వీ పాల్గొన్నారు.

ఘనంగా జననేత జన్మదిన వేడుకలు



మొవ్వ: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం మొవ్వ మండలంలో ఘనంగా నిర్వహించారు. మండంలోని కాజ, కోసూరు, మొవ్వ, పెదపూడి, కూచిపూడి, భట్లపెనుమర్రు, నిడుమోలు, అయ్యంకి గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో కేక్ కట్ చేశారు. ఇందులో భాగంగా మొవ్వ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొండేటి ఇందిర ఆధ్వర్యంలో కేక్ కట్ నిర్వహించారు. వైఎస్ ఎంపీపీ కందుల వెంకట కోటేశ్వరరావు(కొండలు), నాయకులు కే చందు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ

గుడివాడ టౌన్: రాష్ట్రంలో ఏ ఒక్కరూ సొంత ఇల్లు లేనివారు ఉండకూడదనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయం అని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) అన్నారు. స్థానిక కైకాల సత్యనారాయణ కళామందిరంలో గురువారం పట్టణం, రూరల్ మండలానికి చెందిన 220 మంది లబ్ధిదారులకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినా ఇప్పటి వరకు ఏ ఒక్క ముఖ్యమంత్రి చేయలేని సాహసోపేత కార్యక్రమాన్ని జగన్‌మోహన్‌రెడ్డి చేసి చూపించారన్నారు. 2007లో తాను గుడివాడ నుంచి హైదరాబాద్ పాదయాత్ర చేయగా అప్పటి ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 77 ఎకరాలు కొనుగోలు చేశారని గుర్తు చేశారు. అనంతరం వైఎస్ జగన్‌మోహనరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక 180 ఎకరాలు కొనుగోలు చేసి పేదలకు ఇళ్ల స్థలాలు అందజేశామన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో నా నియోజకవర్గంలో సొంత ఇల్లు లేని వారు ఒక్కరూ ఉండకూడదనే సంకల్పంతో ఈ ఇళ్ల స్థలాల పంపిణీ చేశామన్నారు. మీ బిడ్డల భవిష్యత్ కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం జగనన్నని ముఖ్యమంత్రి చేయడానికి అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్డీఓ పి.పద్మావతి, హౌసింగ్ డీఈ రామోజీనాయక్, మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ, తహసీల్దార్ కె. ఆంజనేయులు, జెడ్పీటీసీ గోళ్ల రామకృష్ణ, ఎంపీపీ గద్దె పుష్పరాణి, వైఎస్సార్ సీపీ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, గొర్ల శ్రీను, నాగబాబు, తదితరులు పాల్గొన్నారు.


ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని తదితరులు

ట్యాబ్‌లు విద్యార్థులకు ఓ వరం

పమిడిముక్కల: మండలంలోని ఐదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, రెండు ప్రాథమికోన్నత పాఠశాలలకు కలిపి మొత్తం 290 ట్యాబ్‌లు పంపిణీ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో చోరగుడి హైస్కూల్‌కు 68, కపిలేశ్వరపురానికి 45, తాడంకికి 77, పమిడిముక్కలకు 48, మేడూరుకు 36, అమీనపురం, పెనుమత్స ప్రాథమికోన్నత పాఠశాలలకు ట్యాబ్‌లను హెచ్‌ంలకు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్, వైస్ ఎంపీపీలు గంజాల సీతారామయ్య, కొడమంచిలి మహేష్, ఎంపీటీసీ గుర్విందపల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరు: విద్యాభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న కృషి మరువలేనిదని జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక జెడ్పీ పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు, పదో తరగతి విద్యార్థులకు స్ఫూర్తి స్టడీ మెటీరియల్ పంపిణీ గురువారం నిర్వహించారు. ఎనిమిదో తరగతి విద్యార్థులు 68 మందికి ట్యాబ్‌లు పంపిణీ చేశారు. అలాగే జెడ్పీ నుంచి వచ్చిన మెటీరియల్ పుస్తకాలను 80 మంది టెన్త్ విద్యార్థులకు అందజేశారు. తహసీల్దార్ కుసుమకుమారి, ఎంపీడీఓ తుంగల స్వర్ణలత, హెచ్‌ఎం ఫణిరాజమోహన్ తదితరులు పాల్గొన్నారు.

కై కలూరు: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ట్యాబ్‌లు విద్యార్థులకు ఓ వరం అని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. తామరకొల్లు జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్‌లను గురువారం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు మాట్లాడుతూ 290 ట్యాబ్‌లు అందిస్తున్నట్లు చెప్పారు.

కలిదిండి: ప్రతి పేద విద్యార్థికి కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. కలిదిండి జెడ్పీహెచ్‌ఎస్‌లో గురువారం 8వ తరగతి విద్యార్థులకు ఆయన ట్యాబ్‌లు పంపిణీ చేశారు. రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, వైస్ ఎంపీపీ కట్టా నాగలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ కొల్లాటి సత్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు నాగరాజు తదితరులున్నారు.


విద్యార్థులకు ట్యాబ్‌లు అందిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ వెంకటరమణ


తోట్లవల్లూరులో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ రామ్మోహన్‌రెడ్డి

ఏసుక్రీస్తు ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలి

గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడరూరల్: ఏసుక్రీస్తు ఆశీస్సులతో నియోజకవర్గంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) ఆకాంక్షించారు. మందపాడు న్యూ కాలనీలో నూతనంగా నిర్మించిన హోలీ స్పిరిట్ టెంపుల్ మినిస్ట్రీస్ (చర్చి)ను ఎమ్మెల్యే కొడాలి నాని గురువారం ప్రారంభించారు. తొలుత ఎమ్మెల్యే కొడాలి నానికి చర్చి నిర్వాహకులు బొకె అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం సెమీక్రిస్మస్ వేడుకలను నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ రాష్ట్రంలో మత సామరస్యం పాటిస్తూ పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై చంద్రబాబు మత రాజకీయాలు చేయడం దుర్మార్గమన్నారు. ఎంత మంది ఎన్ని కుట్రలు, కుయుక్తులు పన్నినా ప్రజల బలం, దేవుని ఆశీస్సులు ఉన్నంత వరకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎవరూ ఏమి చేయలేరన్నారు. అనంతరం ఎమ్మెల్యే కొడాలి నానిని చర్చి నిర్వాహకులు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్, మండల, పట్టణ పార్టీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, గొర్ల శ్రీను, మండల సచివాలయాల కన్వీనర్ కారే జోసఫ్, మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ చుక్కా నాగలక్ష్మి, పాస్టర్ జాషువా, పార్టీ నాయకుడు విక్టర్‌పాల్, గ్రామ ప్రముఖుడు ఉపద్రష్ట రాంబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

గుడివాడ టౌన్: పెత్తందారులపై వై.ఎస్.జగన్ పోరాటం చేస్తున్నారని ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) అన్నారు. విక్టరీ బాప్టిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను కేక్ కట్ చేసి కొడాలి నాని చేతుల మీదుగా ప్రారంభించారు. ఓట్ల కోసం ప్రజలను మోసం చేస్తున్న చంద్రబాబుకు గుణపాఠం చెబుతూ పేదలందరూ సీఎం జగన్‌కు మద్దతు పలకాలని కోరారు. డివిజన్‌లోని పలు చర్చిల అభివృద్ధికి నగదు చెక్కులతో పాటు పాస్టర్లకు అసోసియేషన్ సమకూర్చిన నూతన వస్త్రాలను ఆయన చేతుల మీదుగా అందించారు. వేడుకల్లో పాస్టర్ పండు మద్దాలి, వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ సెల్ జోన్ కన్వీనర్ విక్టర్ పాల్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్, సీనియర్ నాయకుడు మండలి హనుమంతరావు, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, జిల్లా యువజన విభాగ కన్వీనర్ కాళీ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే కొడాలి నానికి బోకె అందజేసి స్వాగతం పలుకుతున్న చర్చి నిర్వాహకులు


కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే నాని

రైతు సంక్షేమమే జగనన్న లక్ష్యం

తోట్లవల్లూరు: రైతు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. తోట్లవల్లూరు బస్టాండ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన నార్తువల్లూరు రైతుభరోసా కేంద్రాన్ని గురువారం రాత్రి ఆయన ప్రారంభించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు పురస్కరించుకుని రైతుభరోసా కేంద్రం, ఎస్సీ వాడ వద్ద ఏర్పాటు చేసిన కేక్‌లను అనిల్‌కుమార్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ జొన్నల రామ్మోహన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీలు కళ్లం శివారెడ్డి, మెల్లంపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గుడివాడరూరల్: తుఫాన్ కారణంగా పంట నష్టపోయిన రైతుల వివరాలను మండలంలోని ఆయా రైతుభరోసా కేంద్రాల వద్ద జాబితాలను ప్రదర్శనకు ఏర్పాటు చేసినట్లు ఏడీఏ నిమ్మగడ్డ రమ్మాదేవి తెలిపారు. మండలంలోని మల్లాయపాలెం, బిళ్లపాడు, మోటూరు, చౌటపల్లి తదితర గ్రామాల్లో పంట నష్టపోయిన రైతుల వివరాలతో కూడిన జాబితాలను గురువారం ప్రదర్శనకు ఏర్పాటు చేశారు.

మొవ్వ: మిచాంగ్ తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంట నష్టాన్ని అంచనా వేసి, బాధిత రైతుల జాబితాను అన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద ప్రదర్శించినట్లు ఏవో కె.శివ ప్రసాద్ తెలిపారు. రైతులు తమ వివరాలను పరిశీలించుకోవాలని, అభ్యంతరాలుంటే తెలియజేయాలని కోరారు.

ఎమ్మెల్సీ సాబ్జి మృతి తీరని లోటు



ముదినేపల్లి రూరల్: ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి మృతి తీరని లోటని యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షురాలు సాయిలక్ష్మి, ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ అన్నారు. జెడ్పీ హైస్కూల్లో సాబ్జి సంతాప సభ గురువారం నిర్వహించారు. తుదిశ్వాస వరకు సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేసిన సాబ్జి మరణం ఉపాధ్యాయ లోకానికి తీరని లోటన్నారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నేతలు పులి శ్రీనివాసరావు, జి.రమేష్, పాండురంగారావు, సింహాచలం, సత్యనారాయణ, ఎంవీ బేతాళరావు, సుందర మస్తాన్, ఆంజనేయప్రసాద్, జాన్సన్ బాబు, హరిబాబు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

కృష్ణాజిల్లా, నందివాడ మండలం, జనార్దనపురం, డోర్ నెం. 7-35 కాపురస్తులు గొరిపర్తి జగన్మోహన రావు (లేటు) గారి భార్య గొరిపర్తి నాగలక్ష్మి అను నేను నా భర్త గారి పేరు మీద ఉయ్యూరులో ఉన్న స్థలం తాలూకా డాక్యుమెంట్స్ నెం. 2787/2015 గల డాక్యుమెంట్‌ను మంటాడ నుండి జనార్దనపురం వస్తుండగా రామనపూడి వద్ద ఆటో నుండి జారి పడిపోయినది. ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది ఫోన్ నెంబరుకు తెలియజేయగలరు.

సెల్ : 95027 28099